

శంకర్‌పల్లిలో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి



ఇంటింటి ప్రచారంలో రంజిత్‌రెడ్డి సతీమణి సీతా రంజిత్‌రెడ్డి

ఆరు గ్యారెంటీలు పక్కాగా అమలు

- **చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి**



పారిశుధ్య కార్మికులకు నమస్కరిస్తున్న సీతా రంజిత్‌రెడ్డి

శంకర్‌పల్లి, మే 1: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలు కచ్చితంగా అమలు జరుగుతుందని చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం శంకర్‌పల్లి మండల కేంద్రంలో నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఐదేళ్లకు ఒకసారి వచ్చే ఎన్నికల్లో విహార యాత్రకు వచ్చినట్లు వచ్చి పోతారని తర్వాత ప్రజల సమస్యలు పట్టించుకోరని ఆరోపించారు. తాను పార్లమెంట్ సభ్యుడిగా ఐదు సంవత్సరాలు చేవెళ్ల పరిధిలోని ప్రజల సమస్యలు తెలుసుకుని నిరంతరం ప్రజా క్షేత్రంలో ఉన్నానని చెప్పారు. ప్రజలను, ఎవరిని గుర్తుపట్టని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తనపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ప్రజలందరు మరో అవకాశం ఇచ్చిన తనను గెలిపిస్తే ఈ ప్రాంతం అభివృద్ధి కోసం ముందుండి పని చేస్తానన్నారు. అంతకు ముందు ఆయా పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో చేవెళ్ల ఇన్‌చార్జి పామెన భీంభరత్, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు సత్యనారాయణరెడ్డి, టీపీసీసీ కార్యదర్శి ఉదయ్‌మోహన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు నషిరుద్దీన్, ప్రధాన కార్యదర్శి రవీందర్‌రెడ్డి, నాయకులు మైసయ్య, ప్రకాశ్, యాదయ్యగౌడ్, ప్రశాంత్, వెంకట్‌రాంరెడ్డి, ఎజాస్, తాజ్, గోపాల్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, శ్రీనాథ్ పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌నగర్‌లో సీతారంజిత్‌రెడ్డి ఇంటింటి ప్రచారం

ఎల్‌బీనగర్: చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి సతీమణి, టీటీడీ బోర్డు సభ్యురాలు సీతారంజిత్‌రెడ్డి బుధవారం సరూర్‌నగర్ డివిజన్‌లో ఇంటింటి ఎన్నికల ప్రచారం చేశారు. సీతా రంజిత్‌రెడ్డికి మహిళలు హారతులతో ఘన స్వాగతం పలికారు. ప్రచారంలో భాగంగా భగత్‌సింగ్‌నగర్‌లో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ హస్తం గుర్తుకు ఓటు వేసి రంజిత్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అనితాదయాకర్‌రెడ్డి, కాంగ్రెస్ సరూర్‌నగర్ అధ్యక్షుడు శంకర్ యాదవ్, బేర బాలకిషన్, నల్లెంకి ధన్‌రాజ్‌గౌడ్, సుదర్శన్‌ముదిరాజ్, వీరమల్ల సుధాకర్‌గౌడ్, పులిగౌడ్, నాగమణి, అరుణ, ఇమ్రాన్, నయిమ్‌అలీ, మల్లేష్, జంగారెడ్డి, జనార్దన్, రాము పాల్గొన్నారు.



పార్టీ నాయకులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

కార్మిక వర్గం రంజిత్‌రెడ్డికి అండగా నిలవాలి

రాజేంద్రనగర్ : చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డిని అఖండమైన మెజారిటీతో గెలిపించాలని ఆయన సతీమణి సీతా రంజిత్‌రెడ్డి కోరారు. మేడేను పురస్కరించుకుని కాటేదాన్ టీఎల్ఎం గార్డెన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన ఏఐటీయూసీ కార్మిక సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న రాజేంద్రనగర్ సర్కిల్ పారిశుధ్య కార్మికులు, కాటేదాన్ పారిశ్రామిక వాడలో పనిచేస్తున్న కార్మికులనుద్దేశించి ప్రసంగించారు. కార్మిక, కర్షక, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు మేలు జరుగాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సామ ఇంద్రపాల్ రెడ్డి, వనంపల్లి జైపాల్‌రెడ్డి, ఎన్.దనుంజయ్ మాట్లాడారు. మే 13న జరుగనున్న ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డి హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో ఆయనను గెలిపించాలన్నారు.

రంజిత్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలి

హైదర్‌నగర్ : ఆల్విన్‌కాలనీ ఫేజ్-2 కాంగ్రెస్ నాయకులతో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ బుధవారం సమావేశమై పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డికి గెలుపునకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. కాంగ్రెస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లో తీసుకువెళ్లి ప్రచారం ముమ్మరం చేయాలని కోరారు. కార్యక్రమంలో రంజిత్‌రెడ్డి కుమారుడు గడ్డం ఆర్యన్‌రెడ్డి, నాయకులు రామకృష్ణగౌడ్, గిరిప్రసాద్, సమ్మారెడ్డి, అనిల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, సీహెచ్ భాస్కర్, లింగయ్య, యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీనవర్గాలకు అండగా ఉంటా

- **మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల**



మాట్లాడుతున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్

మచ్చబొల్లారం, మే, 1(ఆంధ్రజ్యోతి): బడుగు బలహీనవర్గాలకు ఎప్పుడు అండగా ఉంటానని మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని వీబీఆర్ గార్డెన్‌లో బీజేపీ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశానికి ఈటల హాజరై మాట్లాడారు. దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గంగా పేరుగాంచిన మల్కాజిగిరిలో ఈసారి బీజేపీ జెండా ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. మల్కాజిగిరి అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. అనంతరం ఎస్సీ మోర్చా నాయకులు ఈటలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎస్సీమోర్చా ప్రధాన కార్యదర్శి క్రాంతికిరణ్, మేడ్చల్ జిల్లా ఎస్సీమోర్చా నాయకుడు మురళి, కరుణాకర్, లవ్‌కుమార్, నాగరాజు, రమేశ్, యాదగిరి పాల్గొన్నారు.

సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ మోదీ కి ముచ్చటగా మూడోసారి ఓటు వేయాలని దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతుందని తెలిపారు. దేశంలో గతంలో ఎప్పుడూ సంకీర్ణ ప్రభుత్వాలే ఉండేవని, గత పదేళ్ల నుంచి స్థిరమైన ప్రభుత్వం ఉందని అన్నా రు. ప్రధాని మోదీ వ్యక్తి కాదని ఒక శక్తి అని పేర్కొ న్నారు. అచ్చమైన తెలంగాణ బిడ్డనైన నన్ను ఇత ర పార్టీల వారు ఎక్కడి నుంచి వచ్చావని ప్రశ్నిస్తున్నా రని నేను పక్కా లోకల్ అని తెలిపారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను ఎంపీగా గెలిపించాలని ఈటల కోరారు. స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేను పక్కా లోకల్

ఏఎస్‌రావునగర్: నేను పక్కా లోకల్ అని ఇక్కడే పుట్టిపెరిగానని మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. ఏఎస్‌రావునగర్‌లో బుధవారం ఫోరం ఫర్ ఇంప్రూవింగ్ థింగ్స్(ఎఫ్ఐటీ)ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన లోక్‌సత్తా పార్టీ నాయకుడు జయప్రకాష్ నారాయణతో కలిసి పాల్గొన్నారు. ఈ



మాట్లాడుతున్న ఈటల రాజేందర్

బీజేపీ ప్రభుత్వంతోనే అందరికీ భద్రత

కొత్తపేట : బీజేపీ ప్రభుత్వంతోనే అందరికీ భద్రత సాధ్యమని కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్ అన్నారు. డివిజన్ పరిధిలోని ప్రజయ్‌నివాస్ -2, బూత్ -10లో ఆయన బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన ఇంటింటికీ వెళ్లి మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల హామీల కరపత్రాలను ఓటర్లకు అందజేశారు. డివిజన్ అధ్యక్షుడు మంచి రాజేష్‌కుమార్, నాయకులు నరేందర్, అశ్విన్‌సింగ్, నీరంకి రవి, మహేందర్‌యాదవ్, లావణ్య, స్వర్ణలత పాల్గొన్నారు.

హయత్‌నగర్‌లో ప్రచారం

హయత్‌నగర్: మన్సూరాబాద్ డివిజన్ హయత్‌నగర్ ఏరియాలోని శ్రీరాంనగర్‌కాలనీ, ప్రగతినగర్‌కాలనీ, శ్రీకృష్ణానగర్‌కాలనీలలో బుధవారం మ న్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రజా సమస్యలపై పార్లమెంటులో మాట్లాడే శక్తి గల వ్యక్తి ఈటల అని అన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు కేశవ్, మధుసూదన్‌రెడ్డి, మదన్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రమోద్‌రెడ్డి, హరీష్‌రెడ్డి, యాదగిరియాదవ్, శ్రీధర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఈటలను భారీ మెజారిటీతో గెలిపించాలి

రామంతాపూర్ : రామంతాపూర్ డివిజన్ పరిధిలోని 254, 255, 256 బూత్‌ల అధ్యక్షులు, కోఆర్డినేటర్లు రేవు నరసింహ కురుమ, బుర్ర రాజేశ్వర్, బొడ్డుపల్లి ఆనంద్, గుండె భిక్షపతిల ఆధ్వర్యంలో పాత రామంతాపూర్‌లో కార్పొరేటర్ బండారు శ్రీవాణి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటలను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

హబ్సిగూడ డివిజన్‌లో బేతి ప్రచారం

రామంతాపూర్: హబ్సిగూడ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో బుధవారం బీజేపీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి బీజేపీ స్టిక్కర్లను గోడలపై అతికించి కరపత్రాలను పంపిణీ చేసి కమలం గుర్తుపై ఓటు వేసి ఈటలను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మాజీ కార్పొరేటర్ స్వప్నారెడ్డి, రంజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఓట్లు వేయకుంటే సమస్యలు పరిష్కరించరా?

ఎల్‌బీనగర్: చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గం నుంచి 20వేల ఓట్ల మెజారిటీ ఇస్తే సచివాలయంలో కూర్చోబెట్టి సమస్యలు పరిష్కరిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి అనడాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు అందెల శ్రీరాములుయాదవ్ తప్పుపట్టారు. అంటే ఓట్లు వేయకుంటే సమస్యలు పరిష్కరించరా అని ఆయన ప్రశ్నించారు. బుధవారం ఆర్‌కేపురం కార్యాలయంలో కార్పొరేటర్‌తో కలిసి ఆయన సమావేశం ఏర్పాటు చేశారు.

మల్కాజిగిరిలో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

- **ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి**



మాజీ ఎమ్మెల్యే కనకారెడ్డి నివాసంలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

చంపాపేట, మే 1(ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఘన విజయం సాధిస్తారని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. చంపాపేట డివిజన్‌లోని కర్మన్‌ఘాట్, క్రాంతినగర్‌కాలనీ, హనుమాన్‌నగర్, బంగారు ఎన్‌క్లేవ్, జ్యోతినగర్ కాలనీ, నిర్మలానగర్‌కాలనీ, చంపాపేట, కటికోనికుంటలో ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేతలు ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారుగుర్తుకు ఓట్లేసి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజ్‌కుమార్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎల్‌బీనగర్ యూత్ వింగ్ అధ్యక్షుడు రవిముదిరాజ్, నాయకులు బీసుకుంట్ల సతీష్‌గౌడ్, అంజిరెడ్డి, గోగు శేఖర్‌రెడ్డి, మేక సురేందర్‌రెడ్డి, రోజ, రజిని, బైగళ్ల రాము, కట్టా వెంకటేశ్ పాల్గొన్నారు.

రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించుకుందాం

- **మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి**

మచ్చబొల్లారం: మల్కాజిగిరి ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే కనకారెడ్డి నివాసంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవరు నిరుత్సాహపడకుండా ప్రచారంలో ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, రావుల అంజయ్య, డోలీ రమేశ్, పరమేశ్, రాజేశ్, లక్ష్మణ్, శోభన్‌బాబు పాల్గొన్నారు.

రామంతాపూర్ డివిజన్‌లో బీఆర్ఎస్ ప్రచారం

రామంతాపూర్ : మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం బీఆర్ఎస్ ఉప్పల్ నియోజకవర్గ నాయకుడు గంధం నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో రామంతాపూర్ డివిజన్ అరవింద్‌నగర్, జనప్రియ అవెన్యూలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుపై ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

కాంగ్రెస్‌లో చేరిన కార్పొరేటర్ రాగుల



కార్పొరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

వనస్థలిపురం, మే 1(ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాపాలనకు ఆకర్షితుడినై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వనస్థలిపురం బీజేపీ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి తన నివాసంలో వెంకటేశ్వర్‌రెడ్డికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీఎం రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రజాపాలన అభినందనీయమన్నారు. మల్కాజిగిరి ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డి గెలుపునకు కృషి చేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్, రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, నాయకులు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ సరూర్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు బోయిని మహేందర్‌యాదవ్ బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్‌యాదవ్, కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, టీపీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి, సరూర్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు బోయిని శంకర్ యాదవ్, నల్లెంకి ధన్‌రాజ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. - ఎల్‌బీనగర్, ఆంధ్రజ్యోతి

'పది' ఫలితాల్లో సత్తాచాటిన 'నాగార్జున' విద్యార్థులు



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో నాగార్జున విద్యా సంస్థల డీన్ రాజశేఖర్

వనస్థలిపురం, ఏప్రిల్ 30(ఆంధ్ర జ్యోతి): నాగార్జున విద్య సంస్థల విద్యార్థులు పదో తరగతి పరీక్షలో అత్యుత్తమ ఫలితాలు సాధించి మరోసారి తమ సత్తాచాటారు. జీ.పీ.ఏ 10కి 10 పాయింట్లు 50 మంది విద్యార్థులు, 9.8 పాయింట్లకు 72మంది, 9.7 పాయింట్లకు 73 మంది, 9.5 పాయింట్లకు 71మంది, 9.0 పాయింట్లకు మించి 458 మంది సాధించారని ఆ సంస్థల డీన్ ఎస్.రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా వనస్థలిపురంలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో 10 పాయింట్లు సాధించిన విద్యార్థులకు ఆయన పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా అభినందించారు. ఆయన మాట్లాడుతూ తమ విద్యాసంస్థల్లో నూతన విద్యావిధానానికి అనుగుణంగా విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నామన్నారు. మరోసారి విద్యార్థులు పదో తరగతి పరీక్షా ఫలితాల్లో విశేష ప్రతిభ కనబర్చడం ఎంతో గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, ఇన్‌చార్జిలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సునీతామహేందర్‌రెడ్డిని గెలిపించండి

- **టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్**

వనస్థలిపురం, మే 1(ఆంధ్రజ్యోతి): మల్కాజిగిరి ఎంపీగా పట్నం సునీతా మహేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ అన్నారు. కాంగ్రెస్ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు కుట్ల నర్సింహయాదవ్ ఆధ్వర్యంలో బుధవారం వనస్థలిపురంలోని కాంప్లెక్స్, రైతుబజార్ వద్ద చేపట్టిన ఎన్నికల ప్రచారానికి ముఖ్య అతిథిగా మధుయాష్కీగౌడ్ హాజరై ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఎల్‌బీనగర్ అధ్యక్షురాలు స్వర్ణమాధవి, వేములయ్యగౌడ్, రామారావు, శ్రీను, నరేష్, నర్సింహయాదవ్, బాలకృష్ణ, రత్నకుమారి, శివ, సంతోష్ పాల్గొన్నారు.



ఆర్టీసీ దిల్‌సుఖ్‌నగర్ డిపోలో ప్రగతి చక్ర అవార్డులు అందుకున్న ఉద్యోగులు

బీఆర్ఎస్‌కు పెద్దఅంబర్‌పేట్ కౌన్సిలర్ గుడ్‌బై

- **ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక**



ఎమ్మెల్యే మల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న కౌన్సిలర్ విద్యావతివిజయేందర్‌రెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్, మే 1(ఆంధ్రజ్యోతి): పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ 4వ వార్డు కౌన్సిలర్ విద్యావతివిజయేందర్‌రెడ్డి బుధవారం బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పి 300మంది అనుచరులతో కలిసి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కౌన్సిలర్‌తో పాటు బాటసింగారం రైతుసేవా సహకార సంఘం డైరెక్టర్ ఇటికల మహేందర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ కో-ఆప్షన్ సభ్యుడు ఎంఏ సత్తార్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కొత్తపల్లి జైపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు జయశ్రీరాజు, సిద్దంకి కృష్ణారెడ్డి, పసుల రాజేందర్‌ముదిరాజ్, శ్రీనివాస్‌గౌడ్, హరిశంకర్‌ముదిరాజ్, అనుపమసుప్రసేనారెడ్డి, చిరంజీవి, గంట శ్రీనివాస్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రాజు పాల్గొన్నారు.

బండరావిరాల మాజీ సర్పంచ్..

అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బండరావిరాల గ్రామ మాజీ సర్పంచ్ బంగారి ఎల్లమ్మసర్వయ్య తన అనుచరులతో కలిసి కాంగ్రెస్‌లో చేరారు. ఆ పార్టీ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్‌గౌడ్, తాజా మాజీ సర్పంచ్ కవాడి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.

బీజేపీ అభ్యర్థులను గెలిపించుకుందాం

- **ఓబీసీ ఆఫీస్ బేరర్ల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ**

అబ్దుల్లాపూర్‌మెట్, మే 1(ఆంధ్రజ్యోతి): ఓబీసీ మోర్చా ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గం ఆఫీస్ బేరర్ల సమావేశం ఓబీసీ మోర్చా జిల్లా ఇన్‌చార్జి, వైస్ ప్రెసిడెంట్ రంగ జంగమయ్యగౌడ్ అధ్యక్షతన బుధవారం అబ్దుల్లాపూర్‌మెట్‌లోని బీజేపీ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 13న జరుగనున్న ఎన్నికల్లో బీజేపీ ఎంపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా నియోజకవర్గం పర్యవేక్షకులు నర్సింహ, పార్టీ మండల అధ్యక్షుడు బండిగారి విష్ణుగౌడ్, పాపయ్యగౌడ్, గోవర్ధన్‌గౌడ్, సురేష్‌గౌడ్‌తో పాటు 4 మండల, 4 మున్సిపాలిటీ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బొందపెట్టాలి

- **ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం, మే 1(ఆంధ్రజ్యోతి): మోసపూరిత వాగ్దానాలతో ఆరు గ్యారెంటీలు అని చెప్పి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని లోక్‌సభ ఎన్నికల్లో బొందపెట్టాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. మన్సూరాబాద్ డివిజన్ ఎంఈరెడ్డి గార్డెన్స్‌లో ప్రజాసమస్యల పరిష్కార సమితి అధ్యక్షుడు గోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేతో పాటు మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్కాజిగిరి కాంగ్రెస్, బీజేపీ ఎంపీ అభ్యర్థులకు మల్కాజిగిరిలో ఓటు హక్కు కూడ లేదని, మల్కాజిగిరి ప్రజలు ఆలోచించాలని, ఆగంకాకుండా ఒక్క సారి బీఆర్ఎస్‌కు అవకాశం ఇవ్వాలన్నారు. ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి, ప్రజా సమస్యలు గాలికొదిలేసిన కాంగ్రెస్‌కి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తే అందరికి అందుబాటులో ఉంటు మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓట్లు వేసి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, మాజీ అధ్యక్షుడు జగదీశ్ యాదవ్ పాల్గొన్నారు.



పతాకావిష్కరణ చేస్తున్న పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేశ్



మేడే వేడుకల్లో మాట్లాడుతున్న రంగారెడ్డి జిల్లా సివిల్ జడ్జి శ్రీదేవి



గాయత్రినగర్ బ్యాంక్‌కాలనీలో మేడే వేడుకల్లో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్, భావన శ్రీనివాస్

ఘనంగా మేడే వేడుకలు

జోన్‌బృందం : ప్రపంచ కార్మిక దినోత్సవం (మేడే) వేడుకలను ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్ జోన్ పరిధిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో ఆయా పార్టీల నాయకులు, కార్మిక సంఘాల నాయకులు కార్మిక జెండాలను ఎగురవేశారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని ఆర్టీసీ హైదరాబాద్-2 డిపోలో ఎంప్లాయిస్ యూనియన్ సీనియర్ నాయకుడు ఎండీ సాదిక్ పతాకాన్ని ఆవిష్కరించారు. చైతన్యపురి రామాలయం సెంటర్‌లో ఐఎఫ్‌టీయూ పతాకాన్ని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేశ్ ఆవిష్కరించారు.

కార్మికుల్లో స్ఫూర్తిని రగిలిస్తూ వేసిన ముందడుగే మేడే

- **జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి**

వనస్థలిపురం, మే 1(ఆంధ్రజ్యోతి): కార్మిక దినోత్సవం అంటే ఏ ఒక్క దేశం సంఘటనకో పరిమితం కాదని, శ్రమ దోపిడీని నిరసిస్తూ యావత్ ప్రపంచ కార్మికుల్లో స్ఫూర్తిని రగిలిస్తూ వేసిన ముందడుగే మేడే అని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి అన్నారు. మేడేను పురస్కరించుకుని వనస్థలిపురంలో అంకిత ఎన్జీవో డీఎల్ఎస్ఏ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్జి శ్రీదేవి మాట్లాడుతూ శ్రమిద్దాం.. శ్రమని గౌరవిద్దాం అని పిలుపునిచ్చారు. అనంతరం అర్హులైన లేబర్స్‌కు లేబర్ కార్డులను అందజేశారు. కార్యక్రమంలో ఎన్జీవో బ్రహ్మం, హయత్‌నగర్ ఎంఈఓ హీర్యానాయక్, డాక్టర్ బిగాడ్ అహ్మద్, దేవేంద్రచారి, తౌఫిక్ పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న ఆర్టీసీ హైదరాబాద్-2 డిపో కార్మికులు

కాంగ్రెస్ హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడిగా చెన్నగోని

హయత్‌నగర్, మే 1(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడిగా హయత్‌నగర్‌కు చెందిన పార్టీ సీనియర్ నాయకుడు చెన్నగోని రవీందర్ గౌడ్‌ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. నియామక పత్రాన్ని బుధవారం టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్ చేతుల మీదుగా రవీందర్‌గౌడ్ అందుకున్నారు.

భక్తిశ్రద్ధలతో సప్తగిరి కీర్తనలు

కొత్తపేట : శ్రావణీ నక్షత్రవేళ బుధవారం స్నేహపురి గోదా సమేత పద్మావతీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో సప్తగిరి కీర్తనల కార్యక్రమం నిర్వహించారు. శాస్త్రీయ సంగీత గురువు కరణం రవికులోత్తమరావు తమ శిష్య బృందంతో కలిసి సప్తగిరి కీర్తనలు పాడారు. వేంకటేశ్వరస్వామిని స్తుతిస్తూ కీర్తనలు పాడారు.

డేటింగ్ యాప్‌లో అమ్మాయిల ప్రొఫైల్, ఫొటో

- **నకిలీ ఐడీతో చాటింగ్ నుంచి ప్రేమ, పెళ్లి దాకా**
- **అత్యవసరమంటూ అందినంత వసూలు**
- **సైబర్ నేరగాడిని అరెస్ట్ చేసిన సైబర్ క్రైం పోలీసులు**

హైదరాబాద్ సిటీ, మే 1(ఆంధ్రజ్యోతి): డేటింగ్ యాప్‌లలో అమ్మాయి పేరుతో నకిలీ ఐడీలు సృష్టించి, పలువురిని మోసం చేసిన సైబర్ నేరగాడిని సైబరాబాద్ సైబర్ క్రైం పోలీసులు అరెస్ట్ చేశారు. వనస్థలిపురం ప్రాంతానికి చెందిన మేఘరాజ్ దినేష్ డేటింగ్ యాప్‌ల ద్వారా మోసాలు చేస్తున్నాడు. డేటింగ్ యాప్‌లలో అమ్మాయి పేరు, ప్రొఫైల్‌తో నకిలీ ఐడీ సృష్టించాడు. డేటింగ్ యాప్‌లలో రిజిస్టర్ చేసుకున్న వారికి ఫ్రెండ్ రిక్వెస్ట్ పెట్టేవాడు. తిరిగి స్పందించిన వారితో అమ్మాయిలా చాట్ చేసేవాడు. మార్ఫింగ్, ఫొటోలు వీడియోలు చూపించి, ప్రేమ పెళ్లి వరకు తీసుకెళ్లి అత్యవసరం పేరుతో అందినకాడికి దోచుకునేవాడు. ఇదేవిధంగా క్వాక్‌క్వాక్ డేటింగ్ యాప్‌లో నగరవాసిని పరిచయం చేసుకున్నాడు. అమ్మాయిలా చాటింగ్ చేస్తూ, నగ్నంగా ఉన్న మార్ఫింగ్ వీడియోలు ఫొటోలు పంపాడు. ప్రేమ, పెళ్లి అంటూ మాటలు చెప్పి, అత్యవసరం అంటూ రూ.4.09లక్షలు వసూలు చేశాడు. తర్వాత ముఖం చాటేయడంతో బాధితుడు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న సైబర్ క్రైం పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సాంకేతిక ఆధారాలతో నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేశారు. అతడి వద్ద నుంచి మొబైల్ సిమ్‌లు స్వాధీనం చేసుకున్నారు. డేటింగ్ యాప్‌ల మోసాల ద్వారా సంపాదించిన డబ్బును బెట్టింగ్ యాప్‌లకు ఖర్చు చేశాడని పోలీసులు గుర్తించారు.